ఆంధ్రభూమి వివిధ వాఙ్మయపీఠి

21 10 1962 ఆదివారం

స్కెచ్

దుర్బలుడు

రచన: "విహారి"

వెళ్ళిపోయే ఆవాన్ని చూస్తూ బిడ్డి మీద నడుస్తున్నాడు సూర్యం. రైల్వే బిడ్డి మీద ఎప్పుడు చూసినా యిసుక వేస్తే రాలనంత మంది జనం. వారిలో ఎన్ని తరగతులవారు, ఎన్ని తరహాల వారు! 'అన్న మో రామచంద్రా!" అని అలాగే విచ్చుగాడనుండి. ఆ దాన్ని డబ్బుతో కొని ఆనభవించి పుట్టుబోగుల వరకూ ఎందరెందరో వచ్చిపోయే కనుల పండువైన స్థలమది.

ఏదో ఆలోచిస్తూ నడుస్తున్న సూర్యం రైలుగంట విని యీ ప్రపంచంలో పడ్డాడు. రైలు వస్తున్నది కాబోలని గబగబా నడవటం మొదలెట్టాడు పాటఫారం మీదికి.

"హాట్ సాన్విచ్స్. డోనట్స్ హాట్ హాటూ వాక్? డామిట్" అని అరుస్తున్నదొక అంగో యిండియన్ లేడి అప్పటికి అమ్మైంది మార్యాదీ తమ ఆవిధి ధికొన్నానని.

"హారీ ప్లీజ్" అటూ ప్రక్కగా జారుకున్నాడు. మనుష్యులను రాసుకుంటూ దోసుకుంటూ పోతున్నాడు బాలుగంగ లేశాడో లేదో

"కళ్ళు కనపడటంలేదుటయ్యా. మనుష్యుల మీదగా పోతున్నావ్. నెదవ చెప్పలూ మన్నూమ్ము" అని రుసరుసలాడింది వెక్కి తెంచీమీద కూర్చున్న యువతి.

"ఏమిటిలా, యీ కర్మ ఈవిడ కాళ్ళు తొక్కనట్లే వుంది" అనుకుని వొక్కసారి ఆమెవంక పరికించి చూశాడు

ఇరవయ్యేళ్ళు దవచ్చు ఆ యువతి చూడగానే చెప్పొచ్చు ధనికులబిడ్డ కాదని. రేతులకు బాలుగేసిన మిటిగాఅలు. అవయవాల సౌష్టవాన్ని స్పష్టపరిచే వల్నని చీర. కాటన్ జాకెట్ వెలిసి పోయి వున్నా శాగా నే వుంది. మెడ మీద నిగనిగలాడుతూ నల్ల త్రాచు లాగా వేళాడుతున్న జడ

"అందంగానే వుంది" అనికుని మనస్సులో "చూడండి. చూడలేదండి" అన్నాడు నీళు నసులుతూ

"ఏమిటి చూడడం....ఏమిటి చూడలేదండి" అటూ ఒక చిరునవ్వు నవ్వింది ఆమె.

ఏంనవ్వు! నవరత్నాల్ని వొయ్యారంగా వొలకబోసినట్లుంది. తమాయించుకొని పక్కకు తిరిగాడు.

తీరా యింత హాంగామా చేసివస్తే, తను వెళ్లాల్సిన రైలుకు గాడు కొట్టిన గంట. "నెదవ రైళ్ళు గంటలు గంటలు లేటు వాకంటే అతి అర్జంటు కాదు. వెళ్తా వెళ్తామ లేకుంటే లేదు. కాని అవసరమైన పని గలవాళ్ళు ఎంత అవస్థ పడాలి. సరే కాస్త అలా వెళ్ళి కాఫీ అన్నా తాగివద్దామని" బయలుదేరాడు.

ముందు నడుస్తున్నది ఆ యువతి. సూర్యం కళ్ళు ఆనందంతో మెరిసినయ్. విద్యుద్దీప కాంతిలో ఆమె ఒడకు వేళ్లాడ దీసిన ఒడగంటలు వింతగా తళతళ కాగుతున్నయ్. నడక వేగం హెచ్చిస్తూ

"ఆహా! సంనడక! గజరాజు గమన" అనుకున్నాడు. బిడ్డి దిగి బుర్కగా ఆఫీసుదాటి, దగ్గర్లో వున్న టీ హోటల్లో వెళ్ళింది ఆమె.

"ఇదేమిటి....యీవిడ యీ టీ బడ్డిలో వెలుస్తుంది? పాపం తెలిదుకాబోలు! ఆసుకు టూనే ఆమెను అనుసరించాడు సూర్యం.

"సంరత్నం, ఇంకా పొద్దు పోలా అప్పుడే యిలా బయలేరావ్? ఏం? యయ్యాలేం పేరం తగల్లేదాయేం? గెల్లేదులే. అయినా మీ కంపెనీలో నికు పెంకుడా యింకెవరికీ దొరుకుతుంది

కాగుకాదా? కాగు.....అరేయ్ నాకోడా దాసికొ టీ యియ్యరా" పరోటీ కాగుతూ అనేస్తున్నాడు.

"ఇదా సంగతి. తెలిసిందిమన మల్లి అంటోపోవటం ఎంత తెలిక యీకాలంలో గానివే నేవేదో మధ్యతరగతి యువతి. సంవం అమాయకపుకన్యఅనేవేవో ఆలోచించుకున్నావే కాబోలు పెద్దలుచెప్పాడు గతి తెలిసుకుడా మనిషిని గురించి పోరించవద్దని. కాని ఆ మేస్స్పియర్ కా చెప్పాడు 'సేస్ యీట్ ది ఎంబెక్స్ ఆఫ్ ది మైన్డ్" అని. ఆశేమే అతువటలదే ఇవిడ ఫేస్ కాసి. అయినా మనకంతగా అనుభవం మగదా యీ విషయాలో, అదుకనే తెలేదు."

"ఏ కాబాలయ్యా? అలా గుడ్లప్పగించి చూసు డవేం వొచ్చి అరగంట అయినా చెప్పవేం?" సర్వారీ దబాయించి పుకు ఆలోచనల్లో మంచి తేరుకున్నాడు సూర్య.

"మర్యాద తెలియని మనుషులు" స్వగత లో అనుకొని, "టీ పట్టుకు రావోయ్" అని వికారంగా అన్నాడు వుడి పోతూ.

సర్వారీ టీ గ్లాస్ తెచ్చి టేబిల్ దాడు వుచ్చుకొని ఆ యువతి వక చూస్తూ ఆలోచనలో పడ్డాడు వల్లీ.

"ఇంతికి యీ రత్నం ఏ గ తేమీటి? ఏదైతే మనకేం? మన దారిన మన పోదా .... కాని అలా వదిలేయటానికి మనసొప్పట లేదు మటిలోవున్నదేదో రత్నం రత్నమే! అతికి అయితేనే? స్త్రీ సహజమైన అసూయకత. ఆ దగ్గ యీ మెలో వున్నాయ్ అబ్బ! అనవుడు! ఏ నవ్వు! ఆ చూపులు! గుండెలో బాణాలా గుచ్చుకుతున్నాయ్ టీగ్లాస్ పుచ్చుకుని ఆచిదలా కళ్ళు వొళ్ళు విలారంగా తిప్పుతుంటే. పిచ్చిత్తెట్టుంది తన లాంటి వాళ్ళగ. ఇలాంటి సౌందర్యవతుల శాపం ఎందుకో నరకం మధ్యలోకి దిగుతున్నారో? అంతా జీవితమార్గంలో నిండా యిరవై మైలు రాళ్ళుదాటని యీ మెకీ వృత్తి యేలా అబ్బిందో?.... దారి దప్పి వాళ్ళు దేశంలో యిలా ఎంతమంది కూడు గుడ్డలకయి ఎడపు వృత్తిని తమ కాధారం గా పట్టిన అభాగినులున్నారో గదా! 'ధాన్యరాసులు పడుదేశాన కూటికి గుడకులోటులేదోయ్" ఇదేనా యీసంచాలకరంగాఅయినా వాళ్ళకు మేమో కూడుగుడ్డలు లేంత మాత్రాన శీల సమ్ముల్లోని జీవించవలసిందేనా? వరో మారం లేదా?.... వీరమారంలో అల్లాడే బదులు నీతిమార్గంలో కష్టపడకూడదా? కాదు యిరి వాళ్ళ తప్పుగాదు దానిని పోత్సహిస్తున్న వాళ్ళది. ఆమె పతితాని ఆ కక్కిన కూటి కాశించే యీ మగపురుగులెన్నమనాలి తప్పు విళ్ళది ఆమెను పుద్ధరించి ప్రగతిమార్గం చూపవలసిన బాధ్యత విళ్ళది. వీళ్ళు ఆమెని తమ ఆట బొమ్మగా వుపయోగించుకొంటు టే, గత్యంతరం లేని ఆమె ఏం చేస్తుంది పాపం!" తన సంస్కారమ కా తర్కించుకున్నాడు తనలో తను పాపం సూర్యం.

"టీ అయిపోయి గంటయింది. గా సక్కడ పెట్టవయ్యా" అంటున్నాడు వర్కిక్కన కూర్చున్న రిక్షావాలా.

"ఓహో అనుకుని" యిసిగోడబ్బులు తీసుకో అటూ గ్లాసు బల్ల మీద పెటి, పావలాబిళ్ళ కొట్టువాడికిచ్చాడు.

"రత్నం గూటికి వద మా కొంపకెళ్లి నూకలకి డబ్బులిచ్చి వోతా ఏం?.... యీ లోపలట్టా రోడ్డుటోపూవు లెవడన్నాతగుల్తుడేమో" అంటున్నాడు వెళ్తున్న ఆమెలో మొదట ఆమె నాహ్వానించిన వాడు

చిల్లర తీసుకుని జేబులో వేసుకుని బయటకొచ్చాడు సూర్యం ఆమె రోడు వెళ్ళిన ఫుట్ పాత్ మీద బరువుగా అడుగువేస్తున్నది సూర్య ఆమె వెనగ్గా నడుస్తున్నాడు.

'తనె దుకాణమను అనుసరిస్తున్నట్టు తనకున్న చదువూ, సంస్కారం తను చేయబోయే పని తప్పని చెప్తున్నాయ్. కాని మనస్సు నిలవనంటున్నది ఆమె చూపు, నవ్వు విలాసం, అ నూ యకత తనను పిచ్చివాణ్ణి చేసినయ్. జీవితంలో మొదటి సారిగా తప్పటడుగు వేయబోతున్నాడు తను" ఇ దాకటి మంచి తనంలోని చివరన్నీ ఏమయినట్టు? ఆ బాధ్యతలు, సూత్రాలూ తనకు వర్తించవా? ఏవేవో సంస్కారణల్ని గురించి అనుకున్నాడే. వాటికి నీకెడలేదా? అవన్నీ విలువలేనివా?.... ఏమిటి దౌర్బల్యం? మనోశక్తిలేని మనిషి మనిషా! చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుని ఏ యోజనం లేదు. ప్రవర్తన చెడిన మనిషికి సంఘంలో విలువవు దా?...."

ఆ మె మలుపు తిరిగింది. రెండు సమాంతరమైన రోడ్లకు కలుపుతూ వున్న వొక సందర్భ సందుకు రెండు వైపులా వరుసగా గుమ్మాల్ని పట్టుకు వేలాడుతున్నారు. తమ తమ సంపు సొంపుల్ని ప్రదర్శిస్తూ కొందరు పడుచులు.

"తనకు తెలిసినవాళ్ళు యీ సందున గూర్చి అనేక పార్లు చెప్పుకోగా విన్నాడు కాని యింత దారుణంగా వుంటు దను కొలేదు పరిస్థితి ఇంతకన్నా స్వేచ్ఛగా వీళ్ళి వ్యాపారం సాగిస్తున్నారే, ఏంచేస్తున్నట్లు పభుత్వం అధికారులు?.... వ్యభిచారం నిరోధక శాఖ వారెంత కృషి చేస్తున్నా దీన్ని పూర్తిగా అరికట్టలేకుండా వున్నారేం శా. చారుణం, అతిచారుణ!"

ఆమె ఒక గుమ్మం దగ్గర మెట్ల మీద నిలబడది వెళ్ళి. సూర్యం ఆలోచనను కట్టిపెట్టి ఆమెను చూశాడు.

"ఆదే పోరచూపు వయ్యారపు వొంపు మృదువైన చిరునవ్వు"

"మిగిలిన మకరం దాన్ని గ్రోలమనే పూవు ఆమె నిలిచిన పొరభాన్ని ఆఘ్రాణి చమని పిలుస్తున్న పుష్ప ఆమె. ఆ దుకాటులో వున్న అనందాన్ని అనుభవించ రమ్మని చేతులు పాచి ఆహ్వానిస్తున్న మగువ ఆమె ఎదురుగా మామిడి పండును పెట్టుకుని తిన వీలులేదను కోవటం తెలివి తక్కువ ఏమైన సరే .... ఆ మె నా మన స్సాకటింది" అనుకున్నాడు లోలోపల ఆ తె అతని కాళ్లామె యిట్టోకి దారి తీసినయ్.



అమెరికా జాతీయ మ్యూజియం ముఖద్వారం

పరిశ్రమలలో కళ

పరిశ్రమలకూ కళలకూ పొత్తు కలుస్తుందా అని ఒకప్పుడు వాదోపవాదాలు జరిగాయి. అయితే కళాత్మకమైన డిజైనింగు వస్తువులను ప్రదేశపెట్టి వస్తువుల నాణ్యాన్ని పెంపొందించడంతో పరిశ్రమలలో కళాకారులకి అర్థమైన స్థానం ఏర్పడింది

చరిత్రశాస్త్రజ్ఞులు, రసాయనిక శాస్త్రజ్ఞులు కలసి పనిచేయడంవల్ల జీవరసాయనిక శాస్త్రం అవతరించింది. అలాగే భూగర్భ పదార్థ విజ్ఞాన శాస్త్రం, రసాయనిక పదార్థ విజ్ఞాన శాస్త్రం మొదలైనవి అవతరించాయి.

ఇలాంటి సహకారం ఫలితంగా సాంకేతిక కళాభిజ్ఞత అనేది పరిచారం

-o- -o- -o- -o- -o- -o- -o- -o- -o- -o-

రచన: ఎ. మార్కు షెవిచ్

లోకి వచ్చింది. ఇ జినీర్లకూ పరిశ్రమలలోని నిపుణులకూ కళాకారుల సహకారం అవసరమైంది. అలాగే కళాకారులను నిపిత పరిశ్రమలు ఆకర్షించాయి కళాకారుడైన డిజైనరు వృత్తి కొత్తగా ఉద్భవించింది

ఇటీవలే అఖిల యూనియన్ సాంకేతిక కళాభిజ్ఞత సాధనాధోధన సంస్థ నెలకొల్పబడింది.

ఇప్పటికి యింకా అనేక రకాల వస్తువులు కళాకారుని సహాయం లేకుండానే ఉత్పత్తి అవుతున్నాయి. అదు వల్లనే అనేక వస్తువులు పరిశ్రమోత్పత్తిగా గాని అందంగా గాని వుండవు కాబట్టే కొనుగోలుదారులు వాటిలో చాల వాటిని తిరస్కరిస్తూ వుంటారు.

యంత్రాల నిర్మాణ పరిశ్రమలూ, నిత్య వినియోగ వస్తువుల పరిశ్రమలూ తయారుచేసే వస్తువులను కళాత్మకంగా డిజైన్ చేసే పద్ధతులను సృష్టించి ప్రదేశపెట్టే పని యీ సంస్థ చేస్తుంది. ఈ సంస్థకు స్వతంత్రంగా ఒక ప్రయోగశాల కర్మాగారం, ఒక ప్రదర్శనశాలలు వున్నాయి.

నిత్య వినియోగ వస్తువులను కళాత్మకంగా డిజైన్ చేయడం గురించి ఒక ప్రత్యేక విభాగముంది. మనం రోజూ వుపయోగించే అనేక వస్తువుల కిక్కడ కొత్త కొత్త రూపాలు రంగులు ఏర్పడుతూ వుంటాయి.

కళాత్మకమైన డిజైనింగు పనిలో, ఇంజనీరు ఫిజియాలజీని గూర్చి తెలుసుకొని వుండడం అవసరం. ఉదాహరణకు ఫర్నిచర్ ను అందంగా మాత్రమే కాక సౌకర్యవంతంగాకూడా తయారు చేయాలి. మాటవరసకి కుర్చీ వుందనుకోండి. దానిని మ్కాలు పిల్లలకైతే ఒక విధ గానూ, హోటళ్లకయితే ఒక విధ గానూ, రైలు బళ్లలో పెట్టదానికైతే ఒక లాగ తయారు చెయ్యాలి. పీరైనా ఒక వస్తువు రంగుగాని బరువు గాని ఎలావు డాలంటే దాని నుపయోగించేవాడు అలసిపోకూడదు; దృష్టికి యింపుగా వు డాలి.

కళాకారులకూ సాంకేతిక పరిజ్ఞానులకూ తమ పనిలో అభిప్రాయ భేదాలు ఏర్పడినట్లయితే యీ సంస్థ యాజమాన్యాన ఏర్పడిన ఒక పరిజ్ఞానుల సంఘం వాటిని పరిష్కరిస్తుంది,

అయితే, పరిశ్రమలలో కళాకారుడు తన పరిధిలోనూ సృజనాత్మక శక్తిని పూర్తిగా ఉపయోగించగలగుతాడా?

పరిశ్రమలలో కళాకారుని పాత్రను నిర్మాణంలో వాస్తు శిల్పి పాత్రతో పోల్చవచ్చును. వాస్తుశిల్పి ఒక నాటకశాలా భవనానికి గాని, ఒక నివాసగృహానికి గాని, స్టేడియమ్‌కుగాని సౌందర్యాన్ని చేకూర్చగలడు అలాగే కళాకారుడు పౌలెన్ పెన్ మండి విమానం వరకూ ప్రతి వస్తువుకూ అంద చందాలు సమకూర్చి పెట్టగలడు.

పైన పేర్కొన్న సంస్థ యీ నాడు తయారయే నిత్య వినియోగవస్తువుల డిజైన్ల గూర్చి సిఫారసులు చేయడమేకాక కొన్ని సంవత్సరాల తరవాత అవి ఎలాగు టాయో కూడా సూచిస్తుంది. అంటే అది ఉత్పత్తి పోకడలను, గిరాకీని, కొనుగోలుదారుల అభిరుచులను పరిశీలిస్తుంది. వీటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి పరిశోధిస్తుంది.

పరిశ్రమలలో కళాభిజ్ఞతను విస్తృతంగా ప్రదేశపెట్టడానికి చాలా మంది నిపుణులను తర్ఫీదు చేయడం అవసరం. ఇదుకై పాఠశాలల్లో విద్యా విధానంలో కొన్ని మార్పులు ప్రవేశపెట్టబడతాయి. చాలా పాఠశాలల్లో కళాత్మక డిజైనింగు పాఠ్య విషయంగా వుంటుంది. మాస్కో లెనిన్ గార్డ్ ఉన్నత పారిశ్రామిక కళాపాఠశాలలు నిపుణుల శిక్షణకై సాయం కాల విద్యా విభాగాలను ప్రారంభిస్తాయి.

నదీ జలాల రగడ: ఆంధ్రుల కర్తవ్యం

కృష్ణా గోదావరి నదీ జలాల వివాదం పరిశీలనలో కేంద్ర ప్రభుత్వం చేసిన యమి చబడిన గుల్జారీ కమిషన్ యొక్క బృహత్తర నివేదికను తమిళనాడు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది ఈ నివేదిక యొక్క ప్రతులు యీ వివాదంతో సంబంధం వున్న అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిచబడినాయి ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలు సేకరించడానికి గామ కేంద్ర జల విద్యుత్ కమిషన్ తరపున ఇంజనీరు వివిధ బందాలకు రాసున్నారని వార్తలు వచ్చాయి.

గుల్జారీ కమిషన్ నివేదిక యింత వరకు బహిరంగపరచబడలేదు అదువల్ల ఆ నివేదికలో ఏమి వున్నదో ఏమి లేదో స్పష్టంగా చెప్పడం కష్టమే అయినా ఆ నివేదికలోని కొన్ని విషయాలు యిటీవల పత్రికలలో ప్రకటించబడాయి. సహజంగానే యీ విషయాలు ఆంధ్ర ప్రజానీకాన్ని ఆందోళన పరుస్తున్నాయి కేంద్ర ప్రభుత్వం యిప్పుడైనా యీనివేదికను పరికించి గుల్జారీ నివేదికలోని విషయాలను ప్రజానీకం తెలుసుకునే అవకాశం కలిగించాలని కోరుకున్నాను

పోచంపాడు ప్రాజెక్టు

పోచంపాడు వద్ద 250 శతకోటి ఘనపుటడుగుల నీరు లభ్యమవుతుందని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేసింది ఇందులో మధ్యరకం ప్రాజెక్టుగా రూపొందిన కోటి ఘనపుటడుగుల నీరును ఉపయోగించేదుకు వీలుగా 15 కోట్ల రూపాయల ఖర్చుతో ఒక ప్రాజెక్టును తయారు చేసి ప్లానింగు కమిటి ఆమోదానికి సంపించడ జరిగింది మధ్యరకం ప్రాజెక్టుకు రిజర్వాయరు లేకుండా "వీర్" మ నిర్మిస్తే సరిపోతు దని అంచనా వేయబడింది.

గుల్జారీ కమిషన్ అంచనాల ప్రకారం గోదావరి ఎగువ భాగాన మహారాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రాజెక్టులన్నీ నిర్మించినప్పుడు, పోచంపాడు వద్ద గోదావరిలో సమృద్ధంగా లభ్యం కాగల నీరు ఏమీ ఉండదని, అందువల్ల పోచంపాడు వద్ద విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అవకాశ మొత్తిగా లేనటు కమిషన్ అభిప్రాయ పడింది. అ తేగాక ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మధ్యరకం ప్రాజెక్టు కేంద్ర ఉద్దేశించిన సాగుకు కూడా వస్తుకాలంలో సైతం గోదావరిలో నీటి సప్లై సక్రమంగా వు డదని అందువల్ల పోచంపాడు ప్రాజెక్టు రెండవ దశలోనే నిర్మించడం అవసరమని పోచంపాడు ప్రాజెక్టుకు కూడ వివరించాలనీ కమిషన్ భావించినటు తెలుస్తోంది. పోతే పెనుగంగ మండి 80 శతకోటి ఘనపుటడుగుల నీటిని పోచంపాడు వద్ద గోదావరిలోకి మళ్ళించడం మంచిదని కమిషన్ అభిప్రాయపడింది. అయితే యిలా మళ్ళించడం సాధ్యమో కాదో పరిశీలన చేయాలని సూచించినట్లు కూడ తెలుస్తోంది

అంటే దీని అర్థం మహారాష్ట్ర ప్రభుత్వం వారిస్తున్నట్లుగానే పోచంపాడు వద్ద గోదావరిలో మనం ఆశించినంత నీరు లభ్యం కాదని కమిషన్

వై. వి. కృష్ణారావు

ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

-o- -o- -o- -o- -o- -o- -o- -o-

వున్నదని గుల్జారీ కమిషన్ అభిప్రాయ పడ్డటు, కృష్ణానదిలోని నీటిని కమిషన్ సూచించిన లెఖల ప్రకారం కొన్ని పండ్డపాటు లెఖలు సప్లేవరకూ తుంగభద్ర హగరి మున పేరు మలేరు మునేరుల పైన వాటి ఉపనదులపైన కొత్తగా మేజరు మధ్యరకం ప్రాజెక్టు లేవిని నిర్మాణం చేయరాదని సూచించినట్లు తెలిసింది.

ఈ సూచనతోపాటు దిగువ కృష్ణా ప్రాంతములోని ప్రాజెక్టులకు అవుసరమైన నీటిపొరత దృష్ట్యా గోదావరి నీటిని కృష్ణలోకి మళ్ళి చదానికిగాను గుల్జారీ కమిషన్ యీ దిగువ సూచనలు చేసినట్లు తెలిసింది

1. పోలవరం-విజయవాడ లింకుకాల్వ

గోదావరి నదిమండి కృష్ణానదిలోకి పోలవరం విజయవాడ లింకుకాల్వ ద్వారా 211 శతకోటి ఘనపుటడుగుల నీరు మళ్ళి చవచ్చునని యీ కాల్వ పొడవు 110 మైళ్ళు వుంటు దని యిందుకు 40కోట్ల రూపాయల ఖర్చుకాగలదని కమిషన్ అభిప్రాయ పడింది ఈ కాల్వద్వారా కృష్ణలోకివచ్చేనీటితో వస్తుతం కృష్ణా డెల్టాకింద సాగవుతున్న 12 1/2 లక్షల యకరాలకు సాగునీరుయడమేగాక నాగార్జునసాగర్ ప్రాజెక్టుకింద తలపెట్టిన కృష్ణాపశ్చిమ కాల్వకింద సాగు 1-1/2 లక్షల యకరాలకు, ఇప్పుడు ప్రాజెక్టులో గోదావరి కుడి కాల్వకింద తలపెట్టిన 8 లక్షల యకరాలకు సాగుకూడ పారిపోతుందని చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే గాక యిలాచేస్తే కృష్ణాడెలా కింద పారుతుం నీటి సప్లయి అవుతున్న విధ గా కాలుగైదు మాసాలేగాక ఏడాదిపొడుగునా గ్యారంటీ సప్లయి వుటుందని, యిందు కనుగుణంగా యీ యేరియాలో పంటల విధానాన్ని కూడ మార్చడం అవుసరమవుతో దని కమిషన్ అభిప్రాయం

2 గోదావరి పులిచింతలలింకు కాల్వ

గోదావరిపైనున్న ఆల్ బకానండి పులిచింతల రిజర్వాయరులోకి మరొక లింకుకాల్వద్వారా 100 శతకోటి ఘనపుటడుగుల నీటిని మళ్ళించవచ్చునని, యీ కాల్వహొపావు 153 మైళ్ళు వుటు దని 17మైళ్ళ టన్నెలు అవుసరమవుతో దని. దిని ఖర్చు 40 కోట్ల రూపాయలవరకూ వుండవచ్చునని కమిషన్ అభిప్రాయం. నాగార్జునసాగర్ కుడి కాల్వకింద సాగులోకి తేలపెటిన కొంత ఆయకట్టుకు పులిచింతల రిజర్వాయరు కింద తలపెట్టిన కొంత ఆయకటుకు మొత్తం 8 లక్షల యకరాలకు నాగార్జునసాగర్ ఎడమ కాల్వకింద సాధ్యం దశలో తలపెట్టిన సాగులో 10 వేల యకరాలకూ రెండవ దశలో తలపెటిన సాగులో 2 లక్షల 80 వేల యకరాలకు ఆ డ యీ కాల్వ నీరు సప్లయి చేయగల్గుతోందని కమిషన్ అభిప్రాయ పడినట్టు తెలుస్తోంది.

3 పులిచింతల రిజర్వాయరు

పులిచింతల రిజర్వాయరునుంచి గోదావరి తలపెట్టినట్లుగా నీరు వదలగలిగితే పుంటుంది. గోదావరినుండి కృష్ణలోకి పోలవరం - విజయవాడ లింకు కాల్వ ద్వారా వచ్చే నీటితోడు అదనంగా మరికొంత నీరు అవసరమైనప్పుడు సప్లయి చేసి దుకుగానే ఈ రిజర్వాయరును నిర్మించవలసి వుంటుంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకుండి కృష్ణలోకి వచ్చే ప్రవాహం ఏమీవుండదు. పోతే నాగార్జున సాగర్ దిగువ భాగంనుండి కృష్ణలోకి వచ్చేనీటిని యీరిజర్వాయరు నిల్వ చేస్తుంది. అ లే ఇది ఒకరకంగా కృష్ణా బ్యారేజీపై అవుసరమైన నీటిని సరుబాటు చేయడానికి తోడ్పడే "బాలెన్సింగ్" రిజర్వాయరు మాత మే ఇందువల్ల యీ రిజర్వాయరునుండి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి అవకాశం వు డదని కమిషన్ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది.

4. నాగార్జున సాగర్ ప్రాజెక్టు

పైన వివరించినట్లు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద సాగులోకి తేలచిన ఆయకట్టులో 6లక్షల యకరాలకు పైగా గోదావరి కృష్ణాలకు కాల్వలవల్ల సాగవుతోంది. కృష్ణాడెల్టాకింద రెండవవంటకు గాను నాగార్జునసాగర్ నుండి నీరు అందించవలసిన అవుసరం లేదు ఈ కారణాల వల్ల దీనికి ఎగువను శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం దృష్ట్యా నాగార్జునసాగర్ డాము ప్రధానంగా నీరు మళ్ళింపునకే వుపయోగ పడుతుంది. ఇదుకనుగుణంగానే దీని నిర్మాణం సాగి చాలి. అటు నాగార్జునసాగర్ రిజర్వాయరు నీరు నిల్వచేసే స్టోరేజి రిజర్వాయర్ గా వుండనవుసరంలేదని అర్థం. పోతే నాగార్జున సాగర్ డాముకు దిగువభాగంలోకి కృష్ణనీరు వదలాల్సిన పనిలేదు గాబట్టి ఈ డాముపైన తలపెట్టిన జలవిద్యుత్ ప్రాజెక్టును విరమించుకోవాలని సూచించడం జరిగింది.

అ దువల్ల నాగార్జునసాగర్ డాముమీద పరిమితమైన పనిభారం అందుకు తగినట్టుగా మార్పులు చేసి నిర్మించవలసి వు టు దన్నమాట.

5 శ్రీశైలం ప్రాజెక్టు

నాగార్జునసాగర్ డ ముకు దిగువగా కృష్ణలోకి నీరు వెళ్ళవలసిన అవుసరం లేదు కాబట్టి శ్రీశైలం ప్రాజెక్టుండి నాగార్జునసాగర్ వరకుగింద సాగుకు అవుసరమైనంత నీటిని మాత్రమే వదలవలసి వు టుంది. ఈ నీటినిబట్టి శ్రీశైలం ప్రాజెక్టు మండి లభించే విద్యుచ్ఛక్తి వుంటుంది శ్రీశైలం ప్రాజెక్టును ఇదు కనుగుణంగా తగించి నిర్మించ వలసి వుంటుందని కమిషన్ అభిప్రాయంగా తెలుస్తోంది.

శ్రీశైలం రిజర్వాయరులోకి వచ్చే వరదనీరు కృష్ణానది దిగువకాల్వలోకి వదలగ దగ్గ వసతి వసతి యోగం నీటి ఉండదు కాబట్టి యీ వరదనీటిని

[మిగతా 4వ పేజీలో].

నిరాయుధీకరణ సంప్రదింపులలో తటస్థ దేశాల పాత్ర

నిరాయుధీకరణ యెవరికి సంబంధించిన విషయం! పూర్వపు రోజుల్లో అయితే యీప్రశ్నకు నిరాయుధీకరణ బాగా ఆయుధాలుఉన్న దేశాలకు సంబంధించిన విషయమని సమాధానం వచ్చి వుండేది.

కాని నేటి వాస్తవ పరిస్థితులు దీనిని రోక సమాధానాన్నిస్తున్నాయి. నేడు నిరాయుధీకరణ సమస్త రాజ్యాలకు చిన్న, పెద్ద అనేప్రమేయం లేకుండా అన్ని దేశాలకు సంబంధించినది. అణుబాంబులు, ఉదజనిబాంబులు, ఖండాంతరగామి రాకెట్లు, భౌగోళిక రాకెట్లు ఉన్న యీరోజుల్లో మొత్తం దేశాలకు దేశాలే ధ్వంసం గావింపబడవచ్చును, కోట్లకొలది ప్రజలు సాతమార్చబడవచ్చును ఇలాంటి ఆయుధాలు విధ్వంసం చేయబడాలా లేక వాటి నిలువ ఇంకా పెంచబడాలా అన్న విషయం మీదనే మానవజాతి భవిష్యత్తు యిక ముందు ఆధారపడి ఉంటు ది.

అందువల్లనే యీ సమస్య సమస్త ప్రజలకూ సంబంధించిన విషయం. ఈ కారణంవల్లనే ఆయుధాలు అధికంగా లేనిదేశాలే కాక తిపోరాట లో ముందుంటున్నాయి నిరాయుధీకరణసమస్యయే మూడుబాలు అగ్రరాజ్యాల చేతనో పరిష్కరింపబడజాలదనే రెండు సత్యాలాలు (తటస్థ) ప్రధాన నెహూ అన్న మాటలు యెంతయినా సమంజసంగా ఉన్నాయి

నిరాయుధీకరణ చావు బ్రతుకులకు సంబంధించిన సమస్య కావటంచేత అది అసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా తటస్థ దేశాలతోసహా ప్రపంచంలోని అన్ని దేశాలకు సంబంధించిన సమస్యే.

సోవియట్ దేశం 1959లో ఐక్యరాజ్య సమితిలో ప్రతిపాదించిన సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణ ప్రతిపాదనలను తటస్థరాజ్యాలు హర్షించాయి. ఈ ప్రతిపాదనలను బలపర్చటతో మాత్రమే ఊరుకోలేదిదేశాలు మరు సంవత్సరం భారత దేశం సంయుక్త

-o- -o- -o- -o- -o- -o- -o- -o- -o- -o-

రచన,

వి. దవిదోవ్

అరబ్బుసంయుక్త, బర్మా ఇథోనీషియా, ఘనా, సిలోన్, ఇరాక్ మొరాకో, కంబోడియా, నేపాల్ యుగస్లావియా మొదలైన తటస్థరాజ్యాలు సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణ మూలసూత్రాలనుగురించి ఒక ప్రతిపాదనను చేసాయి. ఈ ప్రతిపాదనలు సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణపై ఒడంబడిక త్వరగా కుదరటానికి దోహదం చేస్తాయి. అమెరికా సైనికకూటములోని దాదామిత్ర దేశాలకు తంత్రాలవల్ల ఆమోదింప బడకుండా పోయిన యీ ప్రతిపాదనలు నిరాయుధీకరణపై ఒడంబడికోసం తటస్థరాజ్యాలు యెంత శ్రమపడినదీతో కృషి చేస్తున్నా యో రుజువుచేసాయి.

తటస్థరాజ్యాలు ముఖ్యగా 1961లో నిరాయుధీకరణ సమస్యా పరిష్కారానికి అనుకూలపరిస్థితులను కల్పించటానికి బాగా కృషిచేసాయి. అవి సోషలిస్టుదేశాల ప్రతినిధులతో ఐక్యరాజ్యసమితి కొన్ని ముఖ్యమైనతీర్మానాలను చేసేటు చేసాయి, ఇథోపియా ఘనా, గినియా, నైజీరియా, లిబియా సోమాలిలెండ్, సుడాన్, టునీషియా సిలోన్ లు చేసిన ప్రతిపాదనలనుపరిశీలించి ఐక్యరాజ్యసమితి అణ్యాయుధరహితమని యోగాన్ని నిషేధిస్తూ ఒక తీర్మానాన్ని చేసింది. ఘనా, గినియా, మాలీ మొరాక్కో, నైజీరియా, సంయుక్త అరబ్బుగణతంత్ర, సుడాన్, ఇథోపియా తదితర ఆఫ్రికన్ దేశాల ప్రతిపాదనల ననుసరించి ఐక్యరాజ్యసమితి ఆఫ్రికా అణ్యాయుధ రహిత మండలంగా ప్రకటించింది

లిబియా, సుడాన్ ఇరోపియా, టూనీషియా, సిలోన్, కంబోడియా తదితర దేశాలు అణ్యాయుధ రాజ్యాలు అణ్యాయుధాలను ఇంకెవరకు అణ్యాయుధాలేని దేశాలకుయిబ్బలోమని వాగ్దానం చేయాలని, అణ్యాయుధాలు లేని దేశాలు వాటిని ఉత్పత్తి చేయబోమని వాటికి సేకరించబోమనీ, తమ భూభాగాలపైన వాటిని నిలువ చేయటానికి అనుమతించబోమనీ వాగ్దానం చేయాలని ఒక ప్రతిపాదనను చేసాయి ఐక్యరాజ్యసమితి

[మిగతా 4వ పేజీలో]

బంగాళాదుంప సాగు

బంగాళాదుంప విదేశీ దుంపకూరగాయి నను పాడకమున బట్టి సాగుమబట్టి ఇది దేశీయమై పోయింది మన భారత దేశంలో 8 లక్షల 80 వేల ఎకరాలలో ఇది సాగవుతున్నది. సుమారు 7 కోట్ల 20 లక్షల మణుగుల దుంప ఉత్పత్తి అవుతూవు ది. ఆహార స్వయం సమృద్ధతను సాధించడంలో ఈ దుంప ప్రాముఖ్యమును మన దేశ రైతులు సమగ్రంగా గుర్తించవలసి వుంది. మన దేశంలో తృణ ధాన్యములు పాగుచేయబడే ప్రతి 100 ఎకరాలకుగాను బంగాళాద